# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 370 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.16.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సీ ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు చేసిన ఉన్నతాధికారులకు ధన్యవాదాలు. మంత్రి సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ మే 15**

హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బి ఆర్ ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారు. కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు. ఎవంక ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడి.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసు. గిరిజన సంప్రదాయంలో గుళ్లలోకి కాళ్ళు కడుగుకొని వెళ్ళడం సంప్రదాయం.అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళ కు నీళ్ళు పోసింగ్ గల . ఎంవీవీ ది. దా ఈనిని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బంధనం చేస్తున్నారు. నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా. కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్ ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని ప్రజలు పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? తెలంగాణ పేరునే మీ పార్టీ పేరు లో నుంచి తీశారు కదా ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసు. వాస్తవాలు మాట్లాడు అబద్ధాలు కాదు. ఇప్పటికైనా అబద్ధలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకు..? అధికారం పోయాక ప్రజలు,ఆత్మగౌరవం గుర్తుకు మీకు వచ్చిందా..?

## సీడ్ కంపెనీలకు మంత్రి సీతక్క హెచ్చరిక





**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15**

రైతులకు నష్టపరిహారం చెల్లించకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం హైదరాబాదులోని అగ్రికల్చర్ డైరెక్టరేట్ కార్యాలయంలో విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సీతక్క సమావేశం అయ్యారు. వాజేడు, వెంకటాపూర్ మండలాలతో పాటు కన్నాయిగుడెంలో నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ పక్షంలో కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి, క్రిమినల్ చర్యలు చేపడుతామని హెచ్చరించారు. విత్తన కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ములుగు జిల్లా కలెక్టర్ దివాకరా, పలువురు వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా పలు సీడ్ కంపెనీల తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసి.. నకిలీ విత్తనాలతో నష్టపోయిన పంటలను, రైతులను వివరాలను సేకరించి అనుగుణంగా రైతులకు కంపెనీల ద్వారా నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్కు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. నకిలీ విత్తనాలను సరఫరా చేసే సహించేది లేదని. క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో వేస్తామని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## సీఈ రమణారెడ్డికి సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్!

**ప్రాజెక్టులపై రేవంత్ రెడ్డి సీరియస్ సమీక్ష**

**కాళేశ్వరం తరహాలో చేస్తే సహించేది లేదని హెచ్చరిక**

**అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు**

**రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి,**

**నిర్వహణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.**

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15 బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ (సీఈ) రమణారెడ్డికి సీఎం తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. "అక్కడ (గతంలో పనిచేసిన చోట) చేసినట్లు ఇక్కడ కూడా చేస్తే కేసు పెట్టి లోపల వేయిస్తా" అంటూ సీఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం. రమణారెడ్డి గతంలో కాళేశ్వరం ప్రాజెక్టులో సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్‌ఈ)గా బాధ్యతలు నిర్వర్తించిన నేపథ్యంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి భూసేకరణ, పునరావాస ప్యాకేజీ (ఆర్ అండ్ ఆర్) సమస్యలు పూర్తిగా పరిష్కారమై, పంపుహౌస్‌ల పనులు ప్రారంభమైన తర్వాతే పైపులకు సంబంధించిన బిల్లులు సమర్పించాలని మహబూబ్‌నగర్ సీఈకి ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. గతంలో జరిగిన పొరపాట్లను ప్రస్తావిస్తూ, అలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణంలో అక్రమాలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నమోదు చేసిన కేసుల్లో సంబంధం ఉన్న వారిపై చర్యలు కచ్చితంగా ఉంటాయని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. అయితే, ఈ కేసులతో ఎలాంటి సంబంధం లేని అధికారులు భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చినట్లు తెలిసింది. ప్రాజెక్టుల నిర్మాణంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఒకటి రెండుసార్లు సరిచూసుకోవాలని సూచించారు. గతంలో జరిగిన పొరపాట్ల వల్ల విజిలెన్స్




కేసులు నమోదవుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో అలాంటివి జరగకుండా బాధ్యతగా పనిచేయాలని అధికారులకు ఉద్బోధించినట్లు సమాచారం. సమావేశంలో ఒప్పంద సేవల ఉద్యోగుల వేతనాల అంశాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, అవసరం ఉన్నంత వరకే కాంట్రాక్టు సిబ్బందిని నియమించుకోవాలని, దీనిపై ప్రభుత్వం ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ ప్రతిపాదనలు అందిన తర్వాత పరిశీలిస్తామని సీఎం చెప్పినట్లు తెలిసింది. ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల (ఓ అండ్ ఎం) కోసం పెండింగ్‌లో ఉన్న బిల్లులకు నెలకు రూ.50 కోట్లు, నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ. 75 కోట్ల వరకు కేటాయింపులు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు సమాచారం. శిక్షణ సంస్థ వాలంతరికి రూ.10 కోట్లు, గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశాల మేరకు చేపట్టాల్సిన పనులకు రూ.10 కోట్లు, దేవాదుల ఎత్తిపోతల పథకం పూర్తికి రూ.2 వేల కోట్లు అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిసింది.

## హెచ్ సి యు కంచే గచ్చిబౌలి భూముల విషయంలో మరోసారి తెలంగాణ ప్రభుత్వం పై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి సీరియస్




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15**

హెచ్ సి యు కంచె గచ్చిబౌలిలో అటవీ ప్రాంతం పునరుద్ధరించకపోతే చీఫ్ సెక్రటరీ మరియు అధికారులను జైలుకు పంపిస్తామని హెచ్చరించిన సుప్రీంకోర్టు హెచ్ సి యుకంచె గచ్చిబౌలి భూమలపై విచారణ సందర్భంగా సి జె ఐ కీలక వ్యాఖ్యలు అన్నీ సక్రమంగా ఉంటే సెలవులున్న సమయంలో ఎందుకు పని ప్రారంభించారు ? సోమవారం చేసుకోవచ్చు కదా ? వేల చెట్లు అక్రమంగా కొట్టేశారు అవన్నీ త్వరగా పునరుద్ధరణ చేయాలి ఇష్టానుసారంగా డజన్ల కొద్ది బుల్డోజర్లు పెట్టి చెట్లను తొలగించారు ఇదంతా ముందస్తు పథకం ప్రకారమే చేసినట్టు కనిపిస్తుంది తదుపరి విచారణను జూలై 23వ తేదీకు వాయిదా వేసిన ధర్మాసనం.






## మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షాకు సుప్రీంకోర్టు షాక్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15**

కల్నల్ సోఫియా ఖురేషిని "ఉగ్రవాదుల సోదరి" అని అన్నందుకు తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని సుప్రీంకోర్టుకి వెళ్ళిన మంత్రి విజయ్ షా ఈ సమయంలో జోక్యం చేసుకోలేం అంటూ నిరాకరించిన సుప్రీంకోర్టు నిన్న మధ్యప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఇండోర్‌లోని మోవ్‌లోని మాన్పూర్ పోలీస్ స్టేషన్‌లో మంత్రి విజయ్ షాపై నమోదైన ఎఫ్ఐఆర్.

## ఆపరేషన్ సిందూర్ కు హైదరాబాద్ ఆయుధాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15**

'ఆపరేషన్ సిందూర్'తో హెచ్ వై డి.కు చెందిన పలు కంపెనీలకు ఆర్డర్లు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ రంగంలోని డి ఆర్ డి ఓ,బి డి ఎల్, బి ఈ ఎల్తోపాటు ప్రైవేట్ రంగంలోని అదానీ ఎల్బిట్ అడ్వాన్స్, ఆస్ట్రా మైక్రోవేవ్, అనంత్ టెక్నాలజీస్, ఎంటార్ టెక్నాలజీస్, జెన్ టెక్నాలజీస్ వంటి కంపెనీలకు ఆర్మీ నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. ఈ సంస్థల నుంచి ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు మిస్సైల్స్, డ్రోన్స్కు అవసరమైన కీలక విడి భాగాలు సేకరిస్తోంది.

## ప్రెసిడెంట్‌కు కూడా డెడ్‌లైన్లు పెట్టొచ్చా? సుప్రీంకోర్టుకు 14ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

**సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంచలన ప్రశ్నలు సంధించారు.**

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15**

సుప్రీంకోర్టుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంచలన ప్రశ్నలు సంధించారు. రాష్ట్ర ప్రతి, గవర్నర్లకు కూడా సుప్రీంకోర్టు డెడ్ లైన్లు విధించగలరా అని ప్రశ్నించారు. తమిళనాడు కేసులో.. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని, బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జత చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. నెల రోజుల క్రితం సుప్రీంకోర్టు ఇందుకు సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. తాజాగా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పలు ప్రశ్నలు సంధిస్తూ సుప్రీంకోర్టుకు లేఖ రాశారు. గవర్నర్ల పై గడువులు విధించొచ్చా అని ఆ లేఖలో ద్రౌపది ముర్ము ప్రశ్నించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టుకు రాసిన లేఖలో 14 ప్రశ్నలు అడిగారు. ఈ ప్రశ్నలన్నీ గవర్నర్, రాష్ట్రపతి అధికారాలకు సంబంధించినవి. అదేవిధంగా.. రాష్ట్రపతి అడిగిన ప్రశ్నలు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 200, 201, 361, 143, 142, 145(3), 131లకు సంబంధించినవి. బిల్లు తన వద్దకు వచ్చినప్పుడు గవర్నర్ కు ఏ ఎంపిక ఉంటుంది..? మంత్రి మండలి సలహాలను గవర్నర్ పాటించాల్సిన అవసరం ఉందా.? అని ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టుకు రాసిన లేఖలో ప్రశ్నించారు.

రాష్ట్రపతి అడిగిన ప్రశ్నలు ఇవే..

రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి? రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు



గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలేంటి? రాజ్యాంగంలోని రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేయగలదు? సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా? రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి, ఆర్టికల్ 200 కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా? రాజ్యాంగంలో రాష్ట్రపతి అధికారాల మేరకు ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు సలహాను పొందడానికి లేదా గవర్నర్, రాష్ట్రపతి అనుమతి కోసం బిల్లును రిజర్వ్ చేయడం లేదా ఇతర విధంగా సుప్రీంకోర్టు అభిప్రాయం పొందడం అవసరమా?

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంఘం నేత బిజ్వార్ మహేష్ గౌడ్..



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామం.తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మరియు శాసనసభ వ్యవహారాల ఇంచార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును తెలంగాణ గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గౌడ కులస్తుల సమస్యలు వివరించారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం కోసం గత బడ్జెట్లో కేవలం 68 కోట్లు మాత్రమే ప్రకటించారని వీటితో సంక్షేమం ఎలా జరుగుతుందన్నారు.గీత కార్మికుల సేఫ్టీ కిట్టుల కోసమే 200 కోట్లు కావాల్సి ఉందని,వృత్తి దారులందరికీ ఎలా ఇస్తారని,ప్రమాదాలను ఎలా నివారిస్తారని పేర్కొన్నారు.నీరా తాటి,ఈత ఉత్పత్తుల పరిశ్రమల ఏర్పాటుకు,యువతి యువకులకు ఉపాధి రుణాలు,ఎక్స్ గ్రేషియా తదితర అవసరాలకు ఏటా టాడీ కార్పొరేషన్ కు కనీసం 1000 కోట్లు కేటాయించే విధంగా సంబంధిత ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి నిధులు విడుదల చేసే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.గత బడ్జెట్లో కేటాయించిన డబ్బులు కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఈ ఆర్థిక సంవత్సరం లోపు విడుదల చేయాలని మహేష్ గౌడ్ మంత్రిని కోరారు.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి సీతక్క.

ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా



ములుగు నివాస్ న్యూస్ మే 15

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి సీతక్క ఈరోజు ఏటూరునగరం మండలం గోగుపల్లి గ్రామంలో లో నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్నీ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు పండించిన వరి ధాన్యం అకాల వర్షాలకు తడిసిన ముద్ద కావడం తో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది, అలాగే పంట నష్ట పరిహారం ఎంతైనా ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తుందన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఇంకా ఎక్కడెక్కడ వరి ధాన్యం ఉన్న యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, సీతక్క అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు



మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 15

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు ఈరోజు మంగపేట మండలం వాగోడ్డు గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రీ రాంబాబు - స్వరూప ల దంపతుల కుమారుడు ప్రేమ్ కుమార్ వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు ఈ కార్యక్రమం లో. మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,యువజన కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్, మద్దెల ప్రవీణ్, బూర్గుల సతీష్, మూగల చంటి,బిల్పటి నరేష్, బోడ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 2027 నాటికి భూముల డిజిటలైజేషన్

గుంటూరులో దేశవ్యాప్తంగా భూముల రీ సర్వే ప్రక్రియ వేగంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేసి రికార్డుల డిజిటలైజేషన్‌ను 2027 కల్లా పూర్తి చేస్తామన్నారు. భూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను అధ్యయనం చేసేందుకు 29 రాష్ట్రాలు , ఐదు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి వచ్చిన ప్రతినిధులకు 'సర్వే-రీ సర్వే' అనే అంశంపై జాతీయ స్థాయి వర్కుషాపు గురువారం గుంటూరులో జరిగింది. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ వర్కుషాపులో వివిధ రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఈ ప్రక్రియ ప్రారంభం అయినా అస్తవ్యస్తంగా చేశారని, కేవలం ప్రచారం కోసం అప్పటి సిఎం జగన్ తన ఫోటోలతో పాస్‌పుస్తకాలు, హద్దురాళ్లను ఏర్పాటు చేశారని అన్నారు. భూ వివాదాన్ని భూవిశ్వాసంగా మార్చే ప్రక్రియను టిడిపి కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. దేశ వ్యాప్తంగా ఈ సర్వే-రీ సర్వే చేయాలని కేంద్రం నిర్ణయించినా కేవలం ఆంధ్రప్రదేశ్, గుజరాత్‌లోనే వేగంగా జరిగిందని, కొన్ని రాష్ట్రాల్లో మందగమనంగా ఉందన్నారు. భూ వివాదాలు ఏళ్ల తరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు.

## తడిసిన ప్రతీ గింజా కొంటామని రైతులకు భరోసా ఇవ్వండి హరీశ్ రావు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15

ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరగడంతో వర్షానికి పంట తడిసి ముద్ద అవుతున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. రాష్ట్రంలో ఏ కొనుగోలు కేంద్రం వద్ద చూసినా తడిసిన ధాన్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ పెట్టారు. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇవ్వాలని, కొనుగోళ్ళు వేగంగా జరిపి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసు పహారా మధ్య, కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సమీక్షలు చేసే సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా కండ్లు తెరవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కారణంగా తడిసిన ధాన్యం ఫొటోలు, వీడియోలను జతచేసి పోస్టు చేశారు.

కొత్త ఉద్యోగులను సీఎం భయపెడుతున్నరు

ఉద్యోగాల్లో చేరుతున్న కొత్త ఏఈల్లో సీఎం రేవంత్రెడ్డి ఉత్సాహాన్ని నింపకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీఆర్ ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కు నియామక పత్రాలు అందించి.. అది వారి ఘనతగా చెప్పుకునేందు

## కరీంనగర్ ఎండు గంజాయి విక్రయానికి యత్నించిన యువకుడు అరెస్ట్



కరీంనగర్, నివాస్ న్యూస్ మే 15

కరీంనగర్ గోదాం గడ్డ ప్రాంతంలో ఎండు గంజాయి రవాణా చేస్తున్న యువకుడిని ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల ప్రకారం, పృథ్వీరాజ్ అనే యువకుడు విశాఖపట్నం నుంచి సుమారు 425 గ్రాముల ఎండు గంజాయిని కొనుగోలు చేసి విక్రయానికి తీసుకెళ్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాము నేతృత్వంలో అధికారులు తనిఖీలు నిర్వహించగా, నిందితుడి వద్ద గంజాయి బయటపడింది. ప్రస్తుతం నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నట్టు ఎక్సైజ్ శాఖ వెల్లడించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

## నేడు సుప్రీంకోర్టులో హెచ్ సి యు భూముల కేసు విచారణ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15

సుప్రీం చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఎదుట విచారణ.

## హైదరాబాద్ మెట్రో చార్జీలు పెంపు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15

కనిష్ఠ ధర రూ.10 నుంచి రూ.12కు, గరిష్ఠ ధర రూ.60 నుంచి రూ.75కు పెంచుతూ ఆదేశాలు జారీ చేసిన మెట్రో రైలు సంస్థ పెంచిన చార్జీలు ఎల్లుండి (మే 17) నుండి అమలులోకి రానున్నట్టు ప్రకటించిన మెట్రో రైలు సంస్థ.

## భూత్పూర్ జలాశయం కింద ఎంత ఆయకట్టు కు నీళ్లు అందిస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి.



నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంపై మక్తల్ తొలి శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి గారు ఈరోజు తన నివాసంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపిఓ రిపోర్టు ఫారెస్ట్ క్లియరెన్స్ ల్యాండ్ అక్విషన్ కృష్ణ బోర్డు నుండి కూడా ఎటువంటి అనుమతులు లేకుండా ఈరోజు బూత్పూర్ జలాశయం నుంచి కేవలం ఒక టిఎంసి విలువచేసే భూత్పూర్ జలాశయం నుండి కొడంగల్ కు నియోజకవర్గం నీళ్లు తీసుకుపోవడం ఇలాంటి అనుమతులు లేకుండా ముందుగానే కాంట్రాక్టర్ 100 కోట్ల బిల్లులకు పెట్టడానికి చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఎంతో ఈ జిల్లా ప్రజలకు తెలుసని ఇప్పటికే భూత్పూర్ జలాశయం నుండి నీళ్లు తీసుకుపోవడం వల్ల నర్వ అమరచింత ఆత్మకూరు మండలాలు పొలాలు ఎడారిగా మారే అవకాశం ఉందని ఇప్పటికే భూత్పూర్ జలాశయం వద్ద నీళ్లు ఏమాత్రం నిలువలేదని అటువంటి పరిస్థితుల్లో కొడంగల్ ప్రజలకు ఏ విధంగా సాగునీరుస్తారో చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సూటిగా ప్రశ్నించారు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో కేవలం మక్తల్ నారాయణపేట నియోజకవర్గం పైపులైన్ల ద్వారానే తీసుకుపోయి తన నియోజకవర్గం కోడంగల్ లో గ్రావిటీ కెనాల్ ద్వారా నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని ఇది కేవలం కొడంగల్ ప్రజలను మభ్యపెట్టడానికి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంగా భావిస్తున్నట్టు అలాగే మక్తల్ నియోజకవర్గం నారాయణపేట నియోజకవర్గం లో గ్రావిటీ ద్వారా నీళు అందిస్తే ఈ నారాయణపేట మక్తల్ ప్రజలకు పంట పొలాలకు నీరు ఉంది అవకాశం ఉందని పైపులైన్ ద్వారా తీసుకుపోయి నారాయణపేట మక్తల్ నియోజకవర్గం రైతుల పొట్ట కొట్టి ఈ ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోకుండా ఈ జిల్లా కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వత్తాసు పలకడం ఈ నియోజకవర్గంలో భూసేకరణలో కనీసం ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోకుండా కనీసం రైతులకు వారికి ఎంత పరిహారం ఇస్తారో కూడా చెప్పకుండా ఈరోజు పోలీసు బందోబస్తు ఓ ఇద్దరు ఆఫీసర్లతో సర్వే చేస్తూ పబ్బం గడపడాని ఈ నియోజకవర్గంలో ఇంతవరకు నీటిని నిలువ ఉంచగలుగుతారో చెప్పాలని అప్పుడే కొడంగల్ ప్రాంతానికి నీళ్లు తీసుకోవాలని తొలి శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు అలాగే ఎటువంటి పనులు ప్రారంభించడానికి ముందే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి చెందిన కంపెనీ దాదాపు 100 కోట్ల బిల్లులను పెట్టుకోవడం ఎంతవరకు సమంజసమని ఈమెరకు వారు ప్రశ్నించారు అలాగే నియోజకవర్గంలోని ప్రముఖ రిజర్వాయర్ అయినటువంటి చిట్టెం నర్సిరెడ్డి జలాశయం బీమా ప్రాజెక్టు లో దాదాపు 5 గేట్లు పనిచేయడం లేదని ఆ విషయాన్ని ఇక్కడ స్థానిక నాయకులు గుర్తు చేసుకోవాలని వారు కాంగ్రెస్ నాయకులకు గుర్తు చేశారు ముందుగా భూత్పూర్ జలాశయం 1 టీఎంసీ ఐతే 4 టీఎంసీల నీళ్లు కొడంగల్ ఎలా అందిస్తావో అర్థం కావడం లేదని భూత్పూర్ కింద ఎంత మంది రైతులకు ఆయకట్టు కింద నీరు అందిస్తావో స్పష్టంగా శ్వేత పత్రం విడుదల చేసి కొడంగల్ కు నీళ్లు తీసుకుపోవాలని లేని పక్షంలో ప్రాజెక్టును అడ్డుకొని మక్తల్ నారాయణ పేట నియోజకవర్గ రైతుల పక్షాన కొట్లాడాల్సి వస్తుందని నారాయణపేట మక్తల్ నియోజకవర్గ ఎన్ని వేల ఎకరాలకు నీరు అందిస్తారు ముందుకు స్పష్టం చేసి కొడంగల్ కు నీళ్లు తీసుకోవాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హెచ్చరించారు ఈ ప్రాంత ప్రయోజనాలు కాంగ్రెస్ నాయకులకు లేకుండా పోయిందని కొడంగల్ ప్రజలకి కూడా ఆరు గ్యారంటీ లాగే కొడంగల్ రైతులను డమ్మీ చేస్తున్నాడని కొడంగల్ ప్రజలు కూడా ఈ జిమ్మికులను గమనించాలి మక్తల్ నారాయణ పేట రైతులకు రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఇలాగే ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో రైతులే తగిన బుద్ధి చెప్తారని అవసరమైతే సంగంబండ బ్యాక్ వాటర్ నుండి రెండు వాగులు పారుతాయని కొడంగల్ కు నీళు తీసుకోవాలని మక్తల్ తొలి శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు....

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా గారు, మాజీ మార్కెట్ చైర్మన్ రాజేష్ గౌడ్ , మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహా గౌడ్ , పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్ జగ్గలి రాములు మొగులప్ప, బిఆర్ఎస్ మక్తల్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు గవినోళ్ళ నరసింహారెడ్డి, జుట్ల శంకర్, గాల్ రెడ్డి,మనన్,జుట్ల.సాగర్, శివారెడ్డి ,చందపూర్ అశోక్ గౌడ్, తిర్లపురం కృష్ణ ,బాలప్ప, మామిళ్ళ అమ్రేష్, మిగతా బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## కండక్టర్లకు శాపంగా మారిన ఉచిత బస్సు పథకం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15 : రోజుకి రూ.5-6 వేలు టార్గెట్ తీసుకురావాలంటూ కండక్టర్లను వేధిస్తున్న ఆర్టీసీ అధికారులు ఉచిత బస్సు పథకం వల్ల బస్సులలో 90% నుండి 95% వరకు మహిళలే ప్రయాణిస్తుండడంతో ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న నగదు కలెక్షన్ పెరగడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న అధికారులు దీంతో నగదు కలెక్షన్ పెంచాలని కండక్టర్లకు టార్గెట్లు నిర్ణయిస్తున్న అధికారులు బస్సులు మొత్తం మహిళా ప్రయాణికులతో నిండిపోతుంటే, డబ్బులు ఎలా వస్తాయంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కండక్టర్లు ఉచిత బస్సు పథకం వల్ల ప్రయాణికుల సంఖ్య పెరగడంతో విధులు నిర్వహించడమే సాహసంగా ఉందంటే కొత్తగా ఇలా టార్గెట్లు పెడితే ఎలా అని అధికారులను ప్రశ్నిస్తున్న కండక్టర్లు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్కరోజులో 24 లక్షల మంది ప్రయాణిస్తుంటే అందులో 17 లక్షలు మహిళలే ఉంటున్నారని, బస్సులు మహిళలతో నిండిపోవడంతో పురుషులంతా క్యాబ్, మెట్రో, ఆటోల్లో ప్రయాణిస్తున్నారని ఆరోపిస్తున్న కండక్టర్లు ఉచిత బస్సు పథకం పెట్టకముందు గ్రేటర్ హైదరాబాద్‌లో రోజుకి రూ.4 కోట్లు ఆదాయం వచ్చేదని, ఇప్పుడు కేవలం రూ.2 కోట్లు మాత్రమే వస్తుందని చెప్తున్న కండక్టర్లు ఉచిత బస్సు పథకం వల్ల రోజు టికెట్ల మీద వచ్చే ఆదాయం తగ్గడంతో కొంతమంది డిపో మేనేజర్లు తమకు టార్గెట్లు పెడుతున్నారని, అది అసాధ్యమని స్పష్టం చేస్తున్న కండక్టర్లు

## హయత్ నగర్ సీఐపై హైడ్రా కమిషనర్ సీరియస్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15 హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఆగ్రహం తెప్పించారు హయత్ నగర్ సీఐ. వివాదాస్పద భూముల విషయంపై బాధితులు ఫిర్యాదు చేసినా ఎందుకు కేసు నమోదు చేయలేదని సీరియస్ అయ్యారు. పోలీసులు ఉన్నది బాధితుల కోసమే కదా.. మరెందుకు అలసత్వం వహిస్తున్నారని ప్రశ్నించారు. కోహెడలో తమ ప్లాట్లను కబ్జా చేశారని బాధితులు ప్రజావాణిలో భాగంగా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సీఐకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రంగనాథ్ ను కలిసి వివరించారు. ఈ క్రమంలోనే ఆ వివాదాస్పద స్థలాన్ని బుధవారం రంగనాథ్ పరిశీలించారు. అయితే , ఆ ల్యాండ్ లో మారణాయుధాలు ఉండటం చూసి రంగనాథ్ అవాక్కయ్యారు. మరోసారి విషయం పూర్తిగా తెలుసుకొని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులపై దాడి జరిగినా, మారణాయుధాలు ల్యాండ్ లో ఉన్నా ఎందుకు కేసులు నమోదు చేయలేదని హయత్ నగర్ సీఐని ప్రశ్నించారు. వెంటనే బాధితుల ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

## పాక్ అణ్వాయుధాలు భద్రంగా వున్నాయా ?

శ్రీనగర్ :నివాస్ న్యూస్ ప్రతినిధి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తర్వాత మొదటిసారిగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించారు. పాకిస్తాన్ అణ్వాయుధాల భద్రతను ఆయన ప్రశ్నించారు. వాటిపై అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ) పర్యవేక్షణ వుండాలని కోరారు. పాక్ నిర్లక్ష్యపూరితమైన వ్యవహార శైలి పట్ల ఆయన తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో సైనికులనుద్దేశించి సింగ్ మాట్లాడారు. అమరులైన సైనికులకు రాజ్‌నాథ్‌సింగ్ శ్రీనగర్‌లో నివాళులర్పించారు. పాకిస్తాన్ అణు బ్లాక్ మెయిలింగ్‌కు తామెన్నటికీ లొంగేది లేదన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలన్న భారత్ కృతనిశ్చయాన్ని పాకిస్తాన్ బాధ్యతారాహిత్యంగా చేసే అణు బెదిరింపులు ఏ రకంగానూ అడ్డుకోలేవని స్పష్టం చేశారు. ఈ దశలో అంతర్జాతీయ సమాజాన్ని ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నా - అసలు అటువంటి బాధ్యత లేని దేశం చేతిలో అణ్వాయుధాలు సురక్షితమేనా అని ప్రశ్నించారు.

# 28 కొత్త బార్ల మంజూరుకు అనుమతించిన రేవంత్ సర్కార్



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15

ఎక్సైజ్ శాఖ ద్వారా భారీగా ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24, మహబూబాబాద్, బోధన్, నిజామాబాద్, సరూర్ నగర్ మున్సిపాలిటీల్లో ఒక్కో బార్ చొప్పున దరఖాస్తులు ఆహ్వానించిన ఎక్సైజ్ అధికారులు గతంలో పలు కారణాల వల్ల తిరస్కరించబడిన బార్లకు తిరిగి అనుమతులు ఇచ్చిన ఎక్సైజ్ శాఖ ఈ నెల 15వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించాలని వెల్లడించిన ఎక్సైజ్ అధికారులు.

# ఐడియా అదిరింది బాసు.. ఇంటి వద్దకే టైలరింగ్ సేవలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 15

ప్రతి మనిషికి కష్టాలు, సమస్యలు సహజం. సమస్యలు వచ్చినప్పుడు కుంగిపోకుండా కాస్త మనసు పెడితే ఎలాంటి సమస్యకైనా పరిష్కారం ఇట్టే దొరుకుతుంది అందుకు పెద్ద, పెద్ద చదువులు చదుకోవాల్సిన అవసరం లేదని గతంలో చాలా మంది నిరూపించారు. తాజాగా ఓ దర్జీ కూడా అదే బాటలో పయనించాడు. ప్రస్తుతం టైలరింగ్ వృత్తిలో అనేక మార్పులు వచ్చాయి. రెడీమేడ్ దుస్తువులు, డిజైనరీ బోటిక్స్ పుణ్యమా అని సాధారణ టైలర్లకు చేతినిండా పనిలేకుండా పోతోంది. దీంతో పూట గడవని స్థితిలోకి కొంతమంది టైలర్లు వెళ్లిపోతున్నారు. ఈ క్రమంలో కృష్ణా జిల్లాకు చెందిన టైలర్ షేక్ కాలేషా వినూత్నంగా ఆలోచించాడు. ప్రస్తుత రోజుల్లో అన్ని సేవలు ఇంటి వద్దకే రావటాన్ని గమనించి, టైలరింగ్ సేవలను కూడా ఇంటి వద్దకు తీసుకెళ్లాలని అనుకున్నాడు. మరీ ఆ వివరాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం వణుకూరుకు చెందిన షేక్ కాలేషా టైలర్ వృతితో జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. తొలుత గ్రామంలో టైలరింగ్ దుకాణాన్ని నిర్వహించేవాడు. అయితే, కాలక్రమేణ షాపుకు ఆదరణ తగ్గిపోయింది. కొంత మంది బట్టలు కుట్టించుకున్నా ఇచ్చే మొత్తం కంటే, అప్పులు పెట్టేదే ఎక్కువైంది. దీంతో కుటుంబ జీవనం కష్టంగా మారింది. వేరే పని వెత్తుకుందామా అంటే.. తెలిసింది టైలరింగ్ పని ఒక్కటే. టైలరింగ్ వృత్తి ద్వారానే ఏదో విధంగా ఆదాయం పెంచుకోవాలని భావించాడు. ఈ క్రమంలో మొబైల్ టైలరింగ్ ద్వారా ఉపాధి పొందాలనుకున్నాడు. ఈ ఆలోచనలో భాగంగా తొలుత ఓ రిక్షాను కొని దానికి కుట్టుమిషన్ను అనుసంధానించాడు. ఎక్కడికైనా తీసుకుని వెళ్లేందుకు అనుగుణంగా మార్పులు చేశారు. గ్రామంలో కాలనీల్లో తిరుగుతూ ఇంటి వద్దే పాత, చిరిగిన బట్టలు కుట్టడం ప్రారంభించాడు. ఈ సేవలకు మంచి ఆదరణ లభించటంతో.. టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసి పొరుగుళ్లకు తన సేవలను విస్తరించుకున్నాడు. రోజుకో గ్రామం చొప్పున తిరుగుతూ ఉపాధి పొందుతున్నాడు. ప్రస్తుతం అవసరం ఉన్న వాళ్లు కాలేషాకు ఫోన్ చేసి మరీ పిలింపించుకుని బట్టలు కుట్టించుకుంటారు. షాపు నిర్వహించటం కన్నా మొబైల్ టైలరింగ్ సేవలతోనే లాభాం ఉందని కాలేషా చెబుతున్నాడు.

# ట్రంప్‌ను కలిసిన ముఖేశ్ అంబానీ!




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15

ఖతర్ పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత, ఆసియా కుబేరుడు ముఖేశ్ అంబానీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఖతర్ లుసైల్ ప్యాలెస్‌లో నిర్వహించిన విందులో ట్రంప్‌తో పాటు ఖతర్ షేక్ ఎమిర్ తమిమ్ బిన్ హమీద్‌తోనూ ముచ్చటించారు. ఈ సందర్భంగా ట్రంప్‌తో పలు అంశాలపై అంబానీ కాసేపు చర్చించారు. ఇందుకు సంబంధించిన వీడియో బయటకు రావడంతో నెట్టింట వైరల్‌గా మారింది. ఇక, ఈ వీడియోలో రిలయన్స్ చీఫ్ అమెరికా వాణిజ్య కార్యదర్శి స్టీవ్ లుట్నిక్‌తో అంబానీ స్నేహపూర్వకంగా సంభాషించడం కూడా ఉంది. కాగా, అమెరికా అధ్యక్షుడి గౌరవార్థం ఖతర్ సర్కార్ ఏర్పాటు చేసిన ఈ అధికారిక విందులో టెస్లా అధినేత మస్క్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జనవరిలో రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ట్రంప్‌తో అంబానీ ఇది రెండవ సమావేశం. జనవరిలో ట్రంప్ రెండవ ప్రమాణ స్వీకారానికి ఒక రోజు ముందు ముఖేశ్ అంబానీ, ఆయన భార్య నీతా అంబానీ ట్రంప్‌ను కలిశారు.

# నేటి నుంచి కాళేశ్వర సరస్వతి పుష్కరాలు



భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ మే 15

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రం త్రివేణి సంగమంలో నేటి నుంచి సరస్వతి నది పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013లో చివరిసారిగా సరస్వతి నది పుష్కరాలు జరిగాయి.. తెలంగాణ ఏర్పాటు తర్వాత మొదటి సారి ఈ పుష్కరాలు జరుగుతున్నాయి. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు సరస్వతి నది కూడా అంతర్వాహిని గా కలిసే ఈ పవిత్ర స్థలంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు కొనసాగు తుంది. 12 రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగను న్నాయి. బృహస్పతి మిథు న రాశిలోకి ప్రవేశించడంతో సరస్వతి నదికి పుష్కరాలు వచ్చాయి. గురువారం వేకువజామున 5.44 గంటలకు శ్రీ గురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద సరస్వతి సరస్వతి ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించా రు. పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలోని ముక్తీశ్వర క్షేత్రాన్ని సర్వాంగ సుందరం గా ముస్తాబు చేశారు.

# గుడ్‌న్యూస్ రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం ఒకేసారి మూడు నెలల రేషన్



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15

హైదరాబాద్‌వర్షాకాలంలో తిండి గింజల నిల్వ, రవాణాలో అంతరాయాలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ నుంచి మొదలయ్యే వర్షాకాలం, వరదల వంటివి రాష్ట్రాలకు అడ్డంకులుగా మారవచ్చన్న అంచనాల నేపథ్యంలో, అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు జాతీయ ఆహార భద్రత చట్టం కింద ఆగస్టు 2025 వరకు అవసరమైన తిండి ధాన్యాలను ముందస్తుగానే లిఫ్టింగ్ చేసి, పంపిణీ చేయాలని స్పష్టం చేసింది. మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శులకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్ సింగ్ లేఖ రాశారు. మే 30లోగా జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సరకును లబ్ధిదారులకు అందించాలని పేర్కొన్నారు. ముందస్తు బియ్యం లిఫ్టింగ్, పంపిణీ ప్రక్రియలో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) గోడౌన్లలో తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వా లతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు. ఈ ఉత్త ర్వులు సంబంధిత అధికారుల అనుమతి మేరకు తక్షణం అమల్లోకి వస్తాయన్నారు.

రాష్ట్రంలో జూన్‌లోనే 3 నెలల సరఫరా

ఏప్రిల్ కోటా రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో వచ్చే జూన్‌లో మూడు నెలల కోటాను విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినట్లు సమాచారం. ప్రతినెలా 1.75 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమైన నేపథ్యంలో మూడు నెలలకు సంబంధించి సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కారణంగా గోడౌన్‌ల నుంచి సన్న బియ్యం నిల్వలను సమీకరించి వచ్చే నెలలో మూడు నెలల రేషన్ కోటాను విడుదల చేసేందుకు పౌర సరఫరాల శాఖ సన్నాహాలు చేస్తోంది.

# గచ్చిబౌలిలో బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఒక్కో నిరుద్యోగి వద్ద రూ.2 లక్షలు వసూలు చేసిన ప్యూరోపాల్ క్రియేషన్స్ - ఐటీ సొల్యూషన్స్ కంపెనీ ట్రైనింగ్ పూర్తయ్యాక నియామక పత్రాలు ఇస్తామని, 2 నెలలు ట్రైనింగ్ పేరుతో కాలయాపన చేశాక బోర్డు తిప్పేసిన కంపెనీ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన 200 మంది బాధితులు.

# హత్య కేసులో నిందితునికి ఉరిశిక్ష

నివాస్ న్యూస్ ప్రతినిధి

పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం ఎల్.బి మార్కెట్ సమీపంలో రెండేళ్ల క్రితం మహిళను హత్య చేసిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు తన్నీరు అంకమ్మరావుకు.. ఉరిశిక్ష విధిస్తూ 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయాధికారి నేతి సత్య శ్రీ గురువారం తీర్పు వెలువరించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించగా ఎస్.ఆర్.కె.టి కాలనీకి చెందిన షేక్ సలీమా (52)ను అంకమ్మ రావు హత్య చేసినట్లు గమనించారు. విచారణలో నేరం రుజువు కావడంతో ఉరిశిక్ష విధించాలని న్యాయస్థానం తీర్పు వెలువరించింది. నిందితుడు మరో రెండు హత్య కేసుల్లో ఇప్పటికే జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు.

# జమ్మూలోని నాదర్, ట్రాల్ ప్రాంతాల్లో భద్రతా దళాలు మట్టుబెట్టిన ముగ్గురు ఉగ్రవాదుల ఫోటోలు విడుదల








ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15

మృతులను యావర్ భట్, అమీర్ నాజిర్, ఆసీఫ్ షేక్‌గా గుర్తింపు.

# కేసీఆర్ పాలనకు కేంద్రం కితాబు

## బీఆర్ఎస్ హయాంలో తగ్గిన మాతా శిశు మరణాలు

## దక్షిణాది రాష్ట్రాల్లో మొదటి స్థానంలో కేరళ, రెండో స్థానంలో తెలంగాణ

## 2019-2021 ఎస్ఆర్ఎస్ గణాంక నివేదిక విడుదల

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15

మే 2 పదేళ్ల కేసీఆర్ పాలనలో తల్లీబిడ్డల ఆరోగ్యం సంరక్షణ కోసం చేపట్టిన కృషికి కేంద్రం కితాబిచ్చింది. మాతా శిశు సంరక్షణలో తెలంగాణ రాష్ట్రం అధిక ప్రగతిని సాధించిందని తాజా నివేదికల్లో స్పష్టం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఆరోగ్య కార్యక్రమాలకు గౌరవ సూచకంగా, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన శిశు మరణాల రేటు, తల్లి మరణాల రేటు తగ్గించడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానాల్లో ఉంది. గురువారం ఢిల్లీలోని జనగణన ప్రధాన రిజిస్ట్రార్ కార్యాలయం 2019-21 నమూనా నమోదు వ్యవస్థ (ఎస్ఆర్ఎస్) గణాంక నివేదిక విడుదల చేసింది.ఆ నివేదిక ప్రకారం దక్షిణ భారతదేశంలో కేరళ తరువాత తల్లి మరణాల రేటు తగ్గింపులో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది.



మెరుగైన స్థితిలో ఉన్నాం

శిశు మరణాల రేటు గ్రామీణం, పట్టణ ప్రాంతాల్లో కాస్త వ్యత్యాసంగా ఉంది. నగరాల్లో 16, గ్రామీణంలో 23గా నమోదైంది. ఐదేళ్లలోపు చిన్నారుల మరణాల రేటులో 2014-15లో 41గా ఉండగా, 2021 నాటికి 22కి తగ్గింది. దేశ సగటు 31 కాగా, తెలంగాణ మెరుగైన స్థితిలో ఉంది.

ఇదీ పరిస్థి తి

తల్లి మరణాల రేటులో దేశ సగటు 93ఉండగా, దక్షిణ భారత సగటు రేటు 47గా నమోదైంది. తెలంగాణ (45), ఆంధ్రప్రదేశ్ (46), కర్ణాటక (63),తమిళనాడు(49), కేరళ (20), బీహార్ (100), ఉత్తరప్రదేశ్(151), గుజరాత్(53), మధ్యప్రదేశ్(175), ఛత్తీస్‌గఢ్ (132) ఉండటం గమనార్హం. శిశు మరణాల రేటులో దేశ సగటు 27 నమోదు కాగా.. తెలంగాణ (20), ఆంధ్రప్రదేశ్ (22), కర్ణాటక (17), తమిళనాడు(12), కేరళ(6) ఉండటం విశేషం. ఐదేళ్లలోపు చిన్నారుల మరణాల రేటులో దేశ సగటు ( 31) ఉండగా, తెలంగాణ (22), తమిళనాడు(14), కేరళ (8)రాష్ట్రాలు ఉన్నాయి.

శిశు మరణాల రేటు తగ్గింది

తల్లి మరణాల రేటులో దేశ సగటు 93గా ఉండగా, తెలంగాణలో 45గా నమోదైంది. కేరళ (20), తమిళనాడు (49), ఆంధ్రప్రదేశ్ (46), కర్ణాటక (63)గా నమోదయ్యాయి. 2014లో తెలంగాణ ఏర్పడిన సమయంలో శిశుమరణాల రేటు 39గా ఉండగా, ఇప్పుడు అది 20కి తగ్గింది. దేశ సగటు 27గా ఉండగా, తెలంగాణ ఇందులో మెరుగ్గా నిలిచింది. తమిళనాడు (12), కర్ణాటక (17), ఆంధ్రప్రదేశ్ (22), కేరళ (6) రాష్ట్రాలు నిలిచాయి.

# సైనిక స్కూల్ ఏర్పాటుపై రాజకీయాలు మానాలు బండి సంజయ

కరీంనగర్ నివాస్ న్యూస్ మే 15

రాష్ట్రంలో సైనిక స్కూల్ ఏర్పాటు అంశాన్ని రాజకీయ రాద్దాం రాష్ట్ర ప్రయోజనాల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావలసిన అవసరం ఉందని సూచించారు హుస్నాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో సైనిక స్కూల్ ఏర్పాటుకు సంబంధించిన గత నెలలోనే రక్షణ శాఖ మంత్రి రాజున సింగ్ విజ్ఞప్తి చేశామండి బండి సంజయ్ వెల్లడించారు సానుకూలంగా స్పందించారని రాష్ట్ర ప్రభుత్వం వెబ్సైట్ ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంతో సరైన సమన్వయం చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వమైన అయినా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో కలసి రావాలనికోసం బండి సంజయ్ కోరుచున్నారు అని తెలిపారు



# అసంబద్ధ నిబంధనలు తొలగించాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణల్లో భాగంగా అమలు చేస్తున్న అసంబద్ధ నిర్ణయాలను తొలగించాలని యుటిఎఫ్ ధర్నాలో నేతలు డిమాండ్ చేశారు. పాఠశాల విద్యలో తీసుకొస్తున్న సంస్కరణలకు వ్యతిరేకంగా, ప్రభుత్వ పాఠశాలల రక్షణ పేరుతో పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్ (విద్యాభవన్) కార్యాలయం వద్ద గురువారం యుటిఎఫ్ ధర్నా నిర్వహించింది. పెద్దయెత్తున తరలివచ్చిన ఉపాధ్యాయులు విద్యాభవన్ వద్ద బైఠాయించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ధర్నా జరుగుతున్న సమయంలోనే పిడిఎఫ్ ఎమ్మెల్సీలను, యుటిఎఫ్ నేతలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు చర్చలకు పిలిచారు. యుటిఎఫ్ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. అంతకుముందు ధర్నానుద్దేశించి పిడిఎఫ్ ఎమ్మెల్సీ బి గోపిమూర్తి మాట్లాడుతూ.. విద్యారంగంలో సంస్కరణల పేరుతో ప్రాథమిక పాఠశాల వ్యవస్థను ప్రభుత్వాలు బలహీన పరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకు ఇచ్చే నిధుల కోసం విద్యారంగాన్ని ధ్వంసం చేస్తున్నాయని విమర్శించారు. గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలలను ప్రవేశపెడితే ప్రస్తుత ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలను ప్రవేశపెడుతుం దన్నారు. గత ప్రభుత్వంలానే కూటమి ప్రభుత్వం కూడా పాఠశాల విద్యలో అసంబద్ధమైన నిర్ణయాలను తీసుకుని ఉపాధ్యాయుల ఆగ్రహానికి గురైందన్నారు. ఇవే విధానాలను కొనసాగిస్తే కూటమి ప్రభుత్వం కూడా ఉపాధ్యాయుల ఆగ్రహాన్ని



చవిచూడాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వంలో తెలుగు మీడియంలో బోధన లేకపోవడం శోచనీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. ప్రపంచ బ్యాంకుతో గత ప్రభుత్వం సాల్ట్ పథకంలో భాగంగా చేసుకున్న ఒప్పందాన్ని కూటమి ప్రభుత్వం యథాతథంగా కొనసాగిస్తోందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జిఓ 117ను వ్యతిరేకించిన టిడిపి, ఇప్పుడు అదే విధానాలను అమలు చేసేందుకు పూనుకుందన్నారు. ప్రభుత్వ విద్యను ప్రైవేటుపరం చేసేందుకు ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. తెలుగు మీడియం లేకుండా పాఠశాల వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంస్కరణల వల్ల రాష్ట్రంలో 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారని, సుమారు 12 వేల పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# హెచ్ సి యు భూములపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15**

కంచం గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు నేడు గురువారం విచారణ జరిపింది. జులై 23లోపు గతంలో ఉన్నట్లు పర్యవరాన్ని పునర్దించాలని సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసి పర్యావరణ చర్యలు తీసుకోకపోతే సి ఎస్ సహా అధికారులు కూడా జైలుకు వెళ్తారని స్వర్ణన్నత న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది అనంతరం విచారణ జూలై 23 వాయిదా వేసింది

# ట్రంప్ పై పెంటగాన్ మాజీ అధికారి సెటైర్లు!



**న్యూఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15**

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ సెటైర్లు వేశారు. ఇంటర్నెట్ కనిపెట్టడం నుంచి క్యాన్సర్ను నయం చేసేదాకా ట్రంప్ దేనిని వదలరు. అన్నీ తానే చేశానని చెప్పుకుంటారు. ఇప్పుడు భారత్, పాక్ కాల్పుల విరమణ ఒప్పందానికి తానే కారణమని డప్పు కొట్టుకుంటున్నారు. అమెరికన్లలాగే భారతీయులు కూడా ట్రంప్ మాటలను పట్టించుకోవద్దు' అని మైఖేల్ రూబిన్ వ్యాఖ్యానించారు.

# కరోనా రిటర్న్స్.. మాస్క్ మస్ట్

## హాంకాంగ్, సింగపూర్ లో విజృంభిస్తున్న కొవిడ్ వైరస్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15**

వారంలోనే వేల సంఖ్యలో కరోనా పాజిటివ్ కేసులు సింగపూర్ లో 14,200 మందికి సోకిన వైరస్ హాంకాంగ్ లో 17, 13 నెలల చిన్నారులకు కరోనా పాజిటివ్ కొవిడ్ విజృంభణతో మాస్క్ లను తప్పనిసరి చేసిన సింగపూర్, హాంకాంగ్ అధికారులు.

# జులై 9కి సార్వత్రిక సమ్మె వాయిదా

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ బ్యూరో : ఈ నెల 20న జరగాల్సిన కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె జులై 9 నాటికి వాయిదా పడింది. గురువారం నాడిక్కడ కేంద్ర కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. దేశంలో ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను వాయిదా వేయాలని నిర్ణయించారు. ఈ మేరకు కేంద్ర కార్మిక సంఘాల సమాఖ్య గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. దేశం ఇంత తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తూ, లేబర్ కోడ్ల అమలును దూకుడుగా ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు. కార్మికుల పని గంటలను పెంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తోందని కేంద్ర కార్మిక సంఘాల నేతలు విమర్శించారు. జులై 9న సార్వత్రిక సమ్మెను నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. దీనిపై యజమానులు, అధికారులకు అవసరమైన సమాచారం అందజేయాలని సూచించారు. ఈ నెల 20న పని ప్రదేశం, స్థానిక, జిల్లా స్థాయిల్లో సమీకరణలు జరగాలని తెలిపారు. ప్రజల్లో సమ్మె ప్రచారాలను కొనసాగించాలని పేర్కొన్నారు. జులై 9వ తేదీన సమ్మెను జయప్రదం చేసేందుకు సమాయత్తం కావాలని కేంద్ర కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు.

# తిరుమల భద్రతపై ఉన్నతస్థాయి సమీక్ష



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తిరుమలతిరుమల భద్రతపై తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో గురువారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పోలీసు శాఖ, టీటీడీ, ఇతర భద్రతా విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతపురం రేంజ్ డీఐజీ డా. షెమూషి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ఇటీవల పహల్గాం ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో తిరుమల ఆలయంలో భద్రతను మరింత బలోపేతం చేయడమే భద్రతా ఆడిట్ ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అన్ని భద్రతా దళాలు, టీటీడీ విభాగాల సమన్వయంతో పనిచేస్తూ, భక్తుల మనోభావాలను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. అంతకు ముందు టీటీడీ ఇన్‌ఛార్జి సీవీఎస్వో, తిరుపతి అర్బన్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు 2023 మే నెలలో నిర్వహించిన భద్రతా ఆడిట్ సమీక్షలో చేసిన ప్రతిపాదనలు, అలాగే ఇటీవల ఏర్పడిన పరిస్థితుల ఆధారంగా చేపట్టాల్సిన మార్పులు అనే విషయాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా వివరించారు. అలాగే ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హౌం గార్డులు, సివిల్ పోలీసు, టీటీడీ భద్రతా సిబ్బంది వంటి అన్ని భద్రతా దళాలను సమన్వయ పరచి ప్రతి ఒక్క దళానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సహా అన్ని యాక్సెస్ కంట్రోల్ బందాలకు తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని అన్నారు. తలకోన, మామండూరు, తుంబురు తీర్థం, మంగళం మార్గాలు సహా శేషాచల అటవీ ప్రాంతానికి చెందిన 14 ప్రవేశ ద్వారాలలో భద్రతను మరింత పటిష్ఠం చేయాలని సూచించారు. అలాగే భద్రతా సిబ్బందికి రసాయన, జీవ, కిరణ, అణు ముప్పులపై శిక్షణ, యాంటీ సాబటేజ్ చర్యలు, మాక్ డ్రిల్లులు, ఎవాక్యుయేషన్ డ్రిల్లులు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో గ్రేహౌండ్స్ (కమాండర్) ఎస్పీ డా. గరుడ్ సుమిత్ సునీల్, ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ అరిఫ్ హాఫీజ్, తిరుపతి డీఎఫ్ఓ వివేక్ ఆనంద్ పాల్గొన్నారు.తిరుపతి రైల్వే స్టేషన్‌లో ఫ్లాగ్ మార్చ్ప్రజాశక్తి తిరుపతి టౌన్ రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీస్ (జీఆర్‌పీ), ఇతర రైల్వే అధికారులు, రైల్వే మిత్రులతో కలిసి తిరుపతి రైల్వే స్టేషన్‌లో విజయవంతంగా ముగిసిన సైనిక ఆపరేషన్ ఆపరేషన్ సిందూర్ పురస్కరించుకొని ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దేశీయ రక్షణ సాంకేతిక శక్తిని కొనియాడుతూ, ఈ ఆపరేషన్ సింధూర్ లో పాలుపంచుకున్న ప్రతి ఒక్క సైనికుడికి సాంఘీభావం తెలుపుతూ, ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని నినాదాలు తెలియజేస్తూ, భారతీయ జాతీయ జెండాను పైకి ఎగరవేస్తూ ఈ ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్ ఇన్స్పెక్టర్ ఆర్పిఎఫ్, అశీర్వాదం ఇన్స్పెక్టర్ జి ఆర్ పి, ఎస్సైలు రాంబాబు, రామకష్ణ, రత్నమాల పాల్గొన్నారు .

# 'నిఘా'తో దేశానికి రక్షణ



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

సూళ్లూరుపేటభారతదేశ భద్రతే లక్ష్యంగా ఇస్రో మరో నిఘా ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈనెల 18న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈఓఎస్09 ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. భారత్‌కు ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన పోలార్ సాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్వి) ద్వారా ఈ ఉపగ్రహ ప్రయోగం జరుపుతున్నారు. పిఎస్ఎల్వి -సి 61 పేరుతో రాకెట్‌ను నాలుగు దశలుగా నిర్మించారు. గత ఏడాది చివరిలో పిఎస్ఎల్వి -సి 60 రాకెట్ ప్రయోగం జరిగిన తర్వాత ఐన్నాళ్లకు మరో పిఎస్ఎల్వి రాకెట్ షార్ నుంచి ప్రయోగించనున్నారు. మధ్యలో ఇస్రో 100వ రాకెట్ జిఎస్ఎల్వి ఎఫ్ -15ను ప్రయోగించి ఉన్నారు. ఇదిలా ఉంటే సరిహద్దుల్లో ఇటీవల నెలకొన్న కొన్ని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇస్రో ఈ నిఘా ఉపగ్రహం అవసరాన్ని గుర్తించి చక చకా ఏర్పాట్లతో ప్రయోగం చేసేందుకు సిద్ధమైంది. ఇక్కడ ఉన్న అన్ని రాకెట్ నిర్మాణ దశల సౌకర్యాలను ఉపయోగించుకుని పిఎస్ఎల్వి సి 61ని నిర్మాణపరంగా పనులు పూర్తి చేశారు. ఈ ఉపగ్రహ లక్ష్యం ఏదైనప్పటికీ ప్రస్తుతం అవసరమైన ఉపగ్రహం.దీనికి తగ్గట్లే ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఇస్రో ప్రయోగాల వలన దేశానికి రక్షణ సేవలు కూడా అందుతున్నాయని ప్రకటించి ఉన్నారు. ఇప్పటికే 10 ఉపగ్రహాలు అంతరిక్షం నుంచి తమ పని తాము చేసుకు పోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఇఓఎస్ 09 పేరుతో ప్రయోగిస్తున్న భూ పరిశీలన ఉపగ్రహం కూడా అత్యంత శక్తివంతంగా సరిహద్దు ప్రాంతాలను అందులో ఉగ్రవాద కదలికలను పసిగట్టే సామర్థ్యం కలిగి ఉ ందని ఇస్రోవర్గాలు పేర్కొంటున్నాయి. వచ్చే ఐదేళ్లలో కనీసం 52 నిఘా ఉపగ్రహాలను భూ కక్షలోకి ప్రవేశపెట్టి భారతీయ రక్షణ రంగానికి విలువైన సేవలు అందిస్తామని ఇస్రోవర్గాలు తెలిపి ఉన్నాయి. ఈ ఉపగ్రహాలు శత్రువుల పనితీరును పసిగట్టేందుకు సరిహద్దులను పరివేక్షించేందుకు సైనిక కార్యకలాపాల సమయంలో త్రివిధ దళాలకు సాయపడేందుకు ఉపయోగపడతాయని ఇస్రోవర్గాల నుంచి సమాచారం. అందుకే ప్రస్తుతం ఉపగ్రహ ప్రయోగంపై దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. మరోవైపు షార్ లో భద్రత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఇటీవల సిఐఎస్ఎఫ్ దళాలు స్థానిక పోలీసుల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహించారు. యుద్ధ వాతావరణం ప్రస్తుతం లేదని భావిస్తున్న షార్ ను మరింత భద్రత కల్పించి కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. దేశ భద్రతను కాపాడు కోవాలంటే దేశంలోని 7వేల కిలోమీటర్ల సువిశాల సముద్ర తీర ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షించాలని అత్యాధునిక ఉ పగ్రహాల డ్రోన్ల సాంకేతిక పరిజ్ఞానం లేకపోతే అనేక వ్యూహాత్మక లక్ష్యాలను మనం చేరుకోలేమని ఇస్రో చైర్మన్ నారాయణ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈఓఎస్09 ఉ పగ్రహం రీషాట్ 1బి సేవలు అందించనుంది. రీషాట్ 1 ఎ ఇప్పటికే ఉపగ్రహం అంతరిక్షం నుంచి మన దేశ రక్షణ కార్యక్రమాలు పర్యవేక్షిస్తుంది. ఎటువంటి వాతావరణం పరిస్థితులలో అయినా భూ ఉపరితలాన్నీ అత్యంత స్పష్టతతో కూడిన ప్రజల్యాషన్ ఫోటోలను తీసి పంపే సామర్థ్యం ఈ ఉపగ్రహానికి ఉంది. ఇందులో అమర్చిన సి బ్యాండ్ సింథటిక్ అపర్చ్ రాడార్ ప్రధాన ప్రత్యేకత కాగా, ఈ రాడార్ సాయంతో పగలు లేదా రాత్రి అనే తేడా లేకుండా సునిశిత విశ్లేషణ చేసే సామర్థ్యం ఈ ఉపగ్రహంలోని ఉపకరణాలకు ఉంది.

# పాకిస్తాన్ భారత్ మధ్య జరిగే యుద్ధంలో భారత్ విజయం సాధించాలని షిరిడి సాయిబాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించిన సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది పిట్ట శ్రీనివాసరెడ్డి



ములుగు నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ మే 15

పాకిస్తాన్ - భారత దేశం కు మధ్య జరిగే కాల్పులు యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ భారత్ ను గెలిపించాలని భారత్ ప్రజలను క్షేమ స్థైర్య ధైర్య విజయ అభయ ఆయు ఆరోగ్య ములతో రక్షించి కాపాడమని గురువారం సందర్భంగా శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నట్లు బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు సుప్రీం కోర్టు న్యాయ వాది పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. పాకిస్తాన్ ముస్కరమూకలు చేస్తున్న మారణ కాండ నుండి భారత్ బలగాలు ను ప్రజలను కాపాడి పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం తిరిగి స్వాధీన పరుచు కొని భారత్ లో విలీనం చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి ఆలయం వద్ద శ్రీ షిర్డీ సాయిబాబా ను వేడుకున్నారు. భారత దేశం వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక , టెక్నాలజీ, రంగాలలో ఆర్థిక ప్రగతి ,పురోగతి సాధించి అభివృద్ధి చెందాలని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. భారత్ ప్రజలు శాంతి కాముకులు అని , అను బాంబు పేలుళ్లకు ప్రయత్నం చేస్తూ అహర్నిశలు కుట్ర చేస్తున్న పాక్ కు బుద్ధి చెప్పాలని భగవంతుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో భారత బలగాలు అత్యంత పటిష్టంగా ధైర్య, సా హసాల తో ఉగ్రవాదులను. మట్టుబెట్టి ప్రతి ఒక్కరికీ ప్రపంచ దేశాలలో భారత్ గౌరవ మర్యాదలు నిలబెట్టిన. భారత్ బలగాలు గొప్ప సేవలు అందించారు అని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. యుద్ధం లో అమర వీరులు అయిన వారికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక సహాయం అందించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. 1971 లో జరిగిన యుద్ధం లో పాకిస్తాన్ - మన దేశం సైన్యం చేతిలో ఓడి బంగ్లాదేశ్ ను. కోల్పోయిందని ఇప్పుడు జరిగే కాల్పులు సమరంలో బలూచిస్తాన్ ను కోల్పోయిందని , కొన్ని వేల మంది భారత్ ప్రజల ప్రాణాలు బాంబు పేలుళ్లకు పాల్పడి కబళించిన పాక్ టెర్రరిస్టు దేశంగా ప్రకటించాలని ఐక్య రాజ్య సమితి, అమెరికా రష్యా బ్రిటన్ ఫ్రాన్స్ ఇటలీ దేశాలు కు పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. భగవంతుని దయతో ప్రధాని నరేంద్ర మోదీ జీ,కేంద్ర మంత్రులు అమిత్ షా జి, జై శంకర్ , రాజ్ నాథ్ సింగ్ , అజిత్ దోవల్ ప్రత్యేక కృషి చేసి పాక్ కు బుద్ధి చెప్పాలని వారికి సింధు జలాలు భవిష్యత్ లో కూడా సరఫరా చేయ కుండా జాగ్రత్త వహించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్ పబ్లిక్ కు అలర్ట్ ఆఫీసులకు వెళ్లేటోళ్లు బీ కేర్ ఫుల్ఈ ఏరియాల్లో వర్షం దంచికొడుతోంది




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 15 తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.. ఉత్తర.. దక్షిణ ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల( మే 14 నుంచి) పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించి తెలిసిందే.. తెలంగాణ లోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ కూడా జారీ చేసింది వాతావరణ శాఖ. రోజంతా ఎండ మండిపోతున్నప్పటికీ.. సాయంత్రం అయ్యేసరికి వర్షం దంచికొడుతోంది.. ఈ క్రమంలో గురువారం ( మే 15 ) కూడా వర్షాలు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం నుంచి హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం మొదలైంది.. దిల్ షుక్ నగర్, కోఠి, పంజాగుట్ట, అమీర్ పేట్, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, యూసఫ్ గూడా, కూకట్ పల్లి పరిసర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది.. ఉ దయం 9 గంటల సమయానికి వర్షాలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని.. ఉదయం అంతా ఆఫీసుకు వెళ్లే సమయం కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు. వర్షం కురిసే సమయంలో రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే ఉ ండటంతో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు. అత్యవసరమైతే తప్ప వర్షం కురిసే సమయంలో బయటికి వెళ్లొద్దని సూచిస్తున్నారు అధికారులు. ఇదిలా ఉండగా.. తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో బుధవారం తెల్లవారుజామున భారీ వర్షం పడడంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన వడ్లు పూర్తిగా నీటమునిగాయి. మండలంలోని గోగుపల్లి శివారులోని కొనుగోలు కేంద్రంలో సుమారు 150 మంది రైతులు తమ వడ్లను ఆరబోశారు. బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి తోడు కొనుగోలు కేంద్రానికి సమీపంలో ఉన్న ఊరవాగు ఉప్పొంగడంతో వడ్లు మొత్తం నీటిలో కొట్టుకుపోయాయి. వడ్లు లోడింగ్‌కు సిద్ధంగా ఉన్నప్పటికీ.. క్వింటాల్‌కు 10 కిలోలు తరుగు తీయాలని మిల్లర్లు చెప్పడంతో వడ్లను కేంద్రంలోనే ఉంచామని, వర్షం, వరద వల్ల మొత్తం బస్తాలు తడిసిపోయాయని కన్నీటిపర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క ఘటనాస్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని సూచించారు. పంట నష్ట పరిహారం ఎంతైనా నేరుగా రైతుల అకౌంట్లలోనే జమ చేస్తుందన్నారు. ఆమె వెంట గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, కాంగ్రెస్ లీడర్లు ఇర్సవడ్ల వెంకన్న, రఘు, అప్సర్, చెన్నూరి బాలరాజు పాల్గొన్నారు. అలాగే తడిసిన వడ్లను జడ్పీ మాజీ చైర్మన్ బడే నాగజ్యోతి, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మ వెంకట్‌రెడ్డి పరిశీలించి, రైతులను పరామర్శించారు.

# నదులు మన నాగరికత మాత్రమే కాదునదిని మనం దేవుడిగా భావిస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ స్క్రోలింగ్ పాయింట్స్

భూపాల్ పల్లి జిల్లా కాలేశ్వరం/ నివాస్ న్యూస్ మే 15 మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగంగా పుష్కరాలను నిర్వహించు కుంటున్నాం

తెలంగాణ ఏర్పడిన తరువాత తొలిసారిగా సరస్వతి పుష్కరాలు నిర్వహించుకుంటున్నాం

నా హయాంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నా

నదులు మన నాగరికత మాత్రమే కాదు.. నదిని మనం దేవుడిగా భావిస్తాం

రాబోయే రోజుల్లో గోదావరి, కృష్ణా పుష్కరాలను నిర్వహించుకుందాం

మంథని నియోజకవర్గానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది

మన దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే నాలుగో స్థానానికి తీసుకెళ్లడంలో పీవీ ఎనలేని కృషి చేశారు



ఆ తరువాత ఆ స్థాయిలో దుద్దిళ్ల శ్రీపాదరావు మంథని పేరు నిలబెట్టారు

ఇప్పుడు మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి మంథని ప్రతిష్టను మరింత పెంచారు

బలిష్టమైన ఆర్థిక రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టేందుకు మరింత పనిచేసేందుకు ఆయనకు మంథని ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉండా రాబోయే గోదావరి పుష్కరాలకు అవసరమైతే 200 కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నాం ఇందుకు గ్రీన్ ఛానల్ లో నిధులు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది మీ అభివృద్ధి కోసం పనిచేసే శ్రీధర్ బాబు లాంటి నాయకుడు ఉండటం ఈ నియోజకవర్గ ప్రజల అదృష్టం

# కన్నుల పండుగ ఖాజా బందా నవాజ్ గంధం మహోత్సవం




నివాస్ న్యూస్ ప్రతినిధి పొన్నూరు : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో గురువారం సాయంత్రం హజరత్ ఖ్వాజా బందానవాజ్ గంధం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేని అనుమతితో పట్టణంలోని 5వ వార్డులో ఉన్న ఇదార-ఏ-అమినియా చిష్టియా నుంచి మేళతాళాలతో బయల్దేరిన గంధం పురవీధుల గుండా సాగింది. అనంతరం ఇంటికంపాడు రోడ్డులోని జెండా చెట్టువరకు చేరుకొని అక్కడ జెండా నిషాన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా కడప అమీన్ పీర్గా శిష్య బృందం, భక్తజనం ఈ మహోత్సవంలో పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ

హజరత్ ఖ్వాజా బందానవాజ్ గంధ మహోత్సవం పురస్కరించుకొని, గురువారం రాత్రి పట్టణంలోని ఇదార-ఏ-అమినియా చిష్టియా వద్ద భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 2వేల మందికిపైగా హాజరైనట్లు ఇదార-ఏ-అమినియా చిష్టియా షాక్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఈ సందర్భంగా వారు కృతజతలు తెలియజేశారు.

# ఆందోళనకారులపై కేసు కొట్టివేత 13 మందిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు



అజిత్‌సింగ్ నగర్ (విజయవాడ)నివాస్ న్యూస్ ప్రతినిధి 2022 సంవత్సరం అక్టోబర్ నెలలో విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీసులు స్మశాన వాటిక అభివృద్ధికై శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం, తెలుగుదేశం కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసును విచారించి ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ కోర్టు, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నేడు కేసును కొట్టివేస్తూ, 13 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పునిచ్చారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్ లోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని, దెబ్బతిన్న రేకుల షెడ్డు పునర్ నిర్మించాలని, దహన సంస్కారాలైనా సక్రమంగా జరుపుకునే అవకాశం కల్పించాలని కోరుతూ 2022 సంవత్సరం అక్టోబర్ 7వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. దహన సంస్కారాలు నిర్వహించే రేకుల షెడ్డు దెబ్బతిని రేకులన్నీ పోయాయి. వర్షంలోనే దహన సంస్కారాలు చేసుకోవలసిన దుస్థితి ఏర్పడింది. దహన సంస్కారాలకు అటంకం కలుగుతున్నది. అనేక నెలలుగా విజ్ఞప్తులు, ఆందోళనలు చేసినా ఆనాటి వైసిపి ప్రభుత్వం, నగరపాలక సంస్థ ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. గత్యంతరం లేక స్మశాన వాటిక వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు కాశీనాథ్, సెంట్రల్ సిటీ నాయకులు రమణారావు, దుర్గారావు తదితరుల నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు. నాటి వైసిపి ప్రభుత్వం స్మశాన వాటిక అభివృద్ధి చేయకపోగా, శాంతియుతంగా నిరసన తెలిపిన సిపిఎం, కార్యకర్తలపై అక్రమ కేసులు మోపింది. ఐపీసీ సెక్షన్ 341, 188 ,143, 290, ఆర్/డబ్ల్యు 149 పోలీస్ ఆక్ట్, సెక్షన్ 32 పేరుతో అక్రమంగా కేసు నమోదు చేశారు. గత మూడు సంవత్సరాల నుండి 13 మంది నేతలు, కార్యకర్తలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. తెలుగుదేశం నేతలు ప్రత్యేకంగా ఆందోళన చేయగా వారిపై కూడా కేసు నమోదు చేశారు. సిపిఎం ఇతర సంఘాలు, పార్టీలు దశలవారీగా చేసినప్పటికీ ఆందోళన ఫలితంగా స్మశాన వాటిక అభివృద్ధి పనులు ఆలస్యంగా నైనా చేపట్టక తప్పలేదు. తెలుగుదేశం ప్రభుత్వం అక్రమ కేసులు రద్దు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, దాదాపు 11 నెలలు గడిచినా ఏ కేసులు ఎత్తివేయలేదు. ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ సూచనలతో న్యాయవాదులు సప్పా రమేష్, కొండలరావు, ప్రేమ న్యాయ సహాయం అందించారు. విచారణ జరిపిన విజయవాడ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నేడు కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. 13 మందిని నిర్దోషులుగా ప్రకటించారు. సిపిఎం నేతలు సిహెచ్.బాబురావు, డి.కాశీనాథ్, బి.రమణారావు, కే. దుర్గారావు, సిహెచ్. శ్రీనివాస్, నిజాముద్దీన్, పి సాంబిరెడ్డితో పాటు తెలుగుదేశం నేతలు నవనీతం సాంబశివరావు, కంచి దుర్గ, ధన శేఖర్, డి. శ్రీనివాస్, ఉదయశ్రీ, రామారావు తదితరులపై పెట్టిన ఈ కేసును కోర్టు కొట్టి వేసింది. న్యాయ సహాయం అందించిన న్యాయవాదులకు నేతలు అభినందనలు తెలిపారు.

# కాటన్ దొర డెల్టా ప్రాంతం ప్రజల గుండెల్లో కొలువైన అపర భగీరధుడు... ఎమ్మెల్యే దేవ వరప్రసాద్..



రాజోలు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 15: అంబేడ్కర్ కోనసీమ జిల్లా, సర్ ఆర్థర్ కాటన్ దొర జయంతి సందర్భంగా రాజోలు ఇరిగేషన్ సెక్షన్ కార్యాలయం నందు ఆ మహనీయుడిని స్మరించుకుంటూ, కాటన్ దొర విగ్రహానికి రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ పూల మాలలు వేసి, ఘననివాళులు అర్పించినారు. ఎమ్మెల్యే దేవ మాట్లాడుతూ కాటన్ దొరగా డెల్టా ప్రాంతం ప్రజల గుండెల్లో కొలువైన అపర భగీరధుడు కాటన్ దొర అని, ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించి కాలువలు మెరుగు పరిచి కోనసీమని సస్యశ్యామలం చేసిన సర్ ఆర్థర్ కాటన్ కి మనందరం రుణపడి ఉండాలని, ఆయన కృషి వలనే ఈరోజు మనం సుభిక్షంగా ఉన్నాం అని, ఆయన త్యాగాన్ని మనమందరం స్మరించు కోవాలని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యంగా మన గోదావరి వాసులకు బంగారు పంటల్ని ఇచ్చిన వ్యక్తి కాటన్ అని, ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించి ఎన్నో లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందేలా చేసి చిరస్మరణీయుడైయ్యాడని, ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పినిశెట్టి బుజ్జి, మలికిపురం ఎంపీపీ మెడిచర్ల సత్యవాణి రాము, జనసేన నాయకులు దిరిశాల బాలాజీ, నియోజకవర్గం పోలింగ్ బూత్ కమిటీల కో ఆర్డినేటర్ చాగంటి స్వామి, రాజోలు వైస్ డి సి ఆకన బాబ్జి నాయుడు, మండలాధ్యక్షులు సత్తిబాబు, ఇరిగేషన్ ఎ ఈ ఈ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



కలకడ (అన్నమయ్య) :నివాస్ న్యూస్ ప్రతినిధి రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ బాటవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. కడప నుండి సోమలకు బైక్ పై చిత్తూరు -కర్నూలు జాతీయ రహదారిలో వెళుతున్న శివ, బాటవారిపల్లె పంచాయతీ బాటవారిపల్లెకు చెందిన నాగార్జున స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) సమీపంలో ఉన్నట్టుండి బైక్‌ను వెనుకకు తిప్పడంతో అతని వెనుక వస్తున్న శివ బైకు నాగార్జున వాహనాన్ని ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో శివాకు చేయి కుడికాలు కు రక్త గాయాలు కాగా నాగార్జునకు కుడికాలు విరిగినట్టు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదానికి గురైనవారిని కలకడ 108 వాహనం ద్వారా పీలేరుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జనజాతరను తలపించిన 339 అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం




నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధిమే 15 నేటి ఉదయం 9గంలకు ఒకే సమయానికి 339 అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ 678 మంది కార్యకర్తలచేత ప్రజల సాక్షిగా ప్రారంభోత్సవాలు మొత్తం 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలలో షుమారు 70 వేల మంది ప్రజలు పాల్గొన్నట్లు అంచనా పట్టుదలకు మారుపేరు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిరాష్ట్ర మునిసిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుకుంటే ఏదైనా చేస్తాడు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఒకే నియోజకవర్గం నుంచి వరుసగా 3 సార్లు గెలవడం అంటే ఆషామాషీ కాదు. శాసమండలి సభ్యులు బీద రవిచంద్ర 339 అభివృద్ధి పనులు ఆపరేషన్ సింధూర్ భారత యుద్ధ వీరులకు అంకిత రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడి24వ డివిజన్లో జరిగిన ప్రారంభోత్స వాలలో మునిసిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర జిల్లా కలెక్టర్ ఆనంద్ఐఏఎస్ నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరు స్రవంతి, స్థానిక కార్పొరేటర్ ఆరవ శాంతి రూరల్ ఎమ్.ఎల్.ఏ. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వేలాది మంది ప్రజలతో కలసి పాల్గొన్నారు పట్టుదలకు మారుపేరు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిత్వరలోనే పొట్టేపాలెం ములుముడి బ్రిడ్జీలు త్వరలోనే మంజూరు రాష్ట్ర మునిసిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనుకుంటే ఏదైనా చేస్తాడునెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఒకే నియోజకవర్గం నుంచి వరుసగా 3 సార్లు గెలవడం అంటే ఆషామాషీ కాదుశాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర ఇంతటి అద్భుత అవకాశం నాకు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కిఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కియువనాయకుడు నారా లోకేష్ గారికి ఓటువేసి 3వసారి ఎమ్ఎల్ఏగా చేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలకుకష్టం చేసిన పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 339 అభివృద్ధి పనులు ఆపరేషన్ సింధూర్ భారత యుద్ధ వీరులకు అంకితంరూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

# నీటిసంఘం ఆధ్వర్యంలో సర్ ఆర్థర్ కాటన్ జయంతి....



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, గోదావరి జలాలను పొలాలకు తరలించి పరీవాహక జిల్లాలను సస్యశ్యామలం చేసిన రైతు బాంధవుడు, సర్ ఆర్థర్ కాటన్ దొరగా డెల్టా ప్రాంతం ప్రజల గుండెల్లో కొలువైన భగీరధుడు సర్ ఆర్థర్ కాటన్ జయంతి ని వైభవంగా నిర్వహించారు. సఖినేటిపల్లి నీటి సంఘం ఆధ్వర్యంలో ఆ మహనీయుని స్మరించుకుంటూ, సఖినేటిపల్లి లాకు దగ్గర ఉన్న కాటన్ దొర విగ్రహానికి సఖినేటిపల్లి నీటి సంఘం అధ్యక్షులు నామన నాగభూషణం పూలమాలవేసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యకులు కందుల సూర్య చంద్ర రావు, సంఘ డైరెక్టర్లు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు రుద్రరాజు ఆంజనేయరాజు, మాజీ సర్పంచ్ రావి ధర్మరాజు, లాకు సూపర్డెంట్ జాన్సన్, నామన సూర్యనారాయణ, కొక్కిరిగడ్డ జగపతి, లస్కర్లు వేణు, నాని పాల్గొన్నారు.

# కాటన్ ధన్యజీవి



రాజోలు :నివాస్ న్యూస్ ప్రతినిధి కృష్ణా, గోదావరి నదుల నీరు వృథాగా సముద్రం పాలు కాకుండా బ్యారేజీల నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతాలను సస్య శ్యామలం చేసిన సర్ ఆర్థర్ కాటన్ ధన్యజీవి అని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం కాటన్ 222వ జయంతిని రాజోలు ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజోలు ఇరిగేషన్ కార్యలయం వద్ద నెలకొల్పిన కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల్లో పట్టెడన్నం తింటున్నామంటే కాటన్ మహాశయుని చలవేనన్నారు. అటువంటి మహనీయుడిని జీవితంలో మర్చిపోలేమన్నారు. కార్యక్రమంలో డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనువాస్, డిసి ఛైర్మన్ పినిశెట్టి బుజ్జి, నాయకులు దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి,గుబ్బల ఫణి, కట్నా రాజు, అడబల విజరు, రావి మురళీ, జి.తాతాజీ, కోళ్ల బాబీ, రాపాక మహేష్ కుటమి నాయుకులు పాల్గొన్నారు.

# గుడ్లూరు లో ఘనంగా బుర్రా మధుసూదన్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు





గుడ్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మే 16 గుడ్లూరు లో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ 54 పుట్టినరోజు సందర్భంగా గుడ్లూరు మండలం వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి బుర్రా మధుసూదన్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కాపులూరి కృష్ణ,ఎంపీపీ పులి రమేష్, బిల్లా రమణయ్య,గనిపినేని వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, పాటి వెంకటేశ్వర్లు,కాపులూరి సుబ్బరాయుడు, రషీద్, చిత్తారి అంకయ్య, ఈర్ల వెంకటేశ్వర్లు,గాజుల కిషోర్,సాంబశివరాజు, గొర్ల రమేష్, కాపులూరి మధుసూదన్, రామాల మాధవరెడ్డి,పుల్లారెడ్డి,చిట్యాల సురేష్, కాట్రగడ్డ వెంకట్రావు, మెతుషాల, తాటిపర్తి రమేష్, జనిగర్ల మల్లికార్జున, సంజీవ, చిత్తరి మల్లికార్జున, పున్నేపల్లి శ్రీనివాసులు,మాలకొండయ్య, చల్లా విఘ్నేశ్వరరావు, నాగేశ్వరరెడ్డి, మద్దిబోయిన మల్లికార్జున, చీర్ల కలగయ్య,మద్దిరాల మాల్యాద్రి, దేశ బోయిన రామయ్య, రామారావు, మురారి శెట్టి కృష్ణ, చలంచర్ల శ్రీనివాసులు,కోసూరి దిలీప్,కిరణ్, పావనబోయిన వెంకటేశ్వర్లు, కుర్రా బ్రాహ్మయ్య,కర్పూరపు అనిల్,జవంగుల విష్ణు, మదన్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు డెంగీ నివారణపై అవగాహన




అమలాపురం:నివాస్ న్యూస్ ప్రతినిధినేడు శుక్రవారం జాతీయ డెంగీ దినోత్సవాన్ని పుర స్కరించుకుని వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు, నివా రించే మార్గాలను తెలుపుతూ విస్తత ప్రచారం చేస్తారని జెసి టి.నిషాంతి తెలిపారు. గురువా రం స్థానిక కలెక్టరేట్ నం దు ప్రచార బ్యానరును ఆమె ఆవి ష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధి నియం త్రణ, ఆరోగ్య కుటుంబ సంక్షే మ శాఖ సంయుక్త ఆదేశాల మేరకు జాతీయ డెంగీ దినోత్స వాన్ని నిర్వహిం చాలన్నారు డెంగీ, దోమ ల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధిని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు మూడు పద్ధతులను పాటించి డెంగీని నివారించాలన్నారు. పరి శు భ్రతను పాటిస్తూ పాత్రలపై మూతలు ఉంచాలన్నారు ఇంటి చుట్టుపక్కల దోమల ఉ త్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో పరిశీలించి జాగ్రత్తలు పాటించాలన్నారు. డెంగ్యీట అవగాహన కల్పించాలన్నారు.నివారణ పెరుగుతున్న డెంగీ కేసులను దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ జ్వరం గురించి అవ గాహన పెంచడానికి ఈ దోమల ద్వారా సంక్ర మించే వైరల్ వ్యాధికి వ్యతిరేకంగా నివారణ చర్యలను ప్రోత్సహించడానికి ప్రతి ఏడాది జాతీయ డెంగీ దినోత్సవం సమాజంలో చైతన్యం చురుకైన ఆరోగ్య సంరక్షణ చర్యలు బలమైన ప్రజారోగ్య మౌలిక సదుపాయాల అవస రాన్ని గుర్తు చేస్తుందన్నారు. డెంగీ జ్వరం వ్యాప్తిని ఎదుర్కోవడానికి నియంత్రిం చడానికి నిరంతర ప్రయ త్నాలను ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.దుర్గారావు దొర మాట్లాడుతూ డెంగీ దోమల ద్వారా సంక్రమించే వైరల్ గురించి అవగాహన కల్పించడానికి నివారణ, విద్య, ముందస్తు జోక్య వ్యూహాల ద్వారా సమిష్టి చర్యను ప్రోత్సహించ డానికి ఈ దినోత్సవాన్ని అంకితం చేయడమైనదన్నారు. డెంగీ జ్వరం వ్యాప్తిని నియంత్రించడానికి చేస్తున్న నిరంతర ప్రయత్నాలు అవగాహన కల్పించడానికి నివారణ, ముందస్తు జోక్య వ్యూహాల ద్వారా సమిష్టి చర్యను ప్రోత్సహించడానికి వైద్య సంసిద్ధతకు కీలకమైన వేదికగా నిలుస్తుందన్నారు. ప్రాణాంతక వ్యాప్తిని నివారించడానిక పౌర సంస్థలను సమీకరించి, వ్యాధికి వ్యతి రేకంగా నివారణ పద్ధతులపైపౌరులలో సంసిద్ధతను మెరుగుపరచడానికి అప్రమత్తతను ప్రోత్సహించడానికి ఇదొక ప్రయత్నమన్నారు.

# జేఎన్‌టీయూజివి విద్యార్థి భాను మహేష్ ధూపంకి డాక్టరేట్

విజయనగరం :నివాస్ న్యూస్ ప్రతినిధి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ-గురజాడ విశాఖపట్నం (జె ఎన్ టి యు జి వి)కు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి డాక్టర్. భాను మహేష్ ధూపం తన పరిశోధన కోసం డాక్టరేట్ (పి హెచ్ డి) పట్టాను అందుకున్నారు. "ఏ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఆప్టిమైజ్డ్ మెడికల్ ఇమేజ్ రిట్రీవల్ అండ్ క్లాసిఫికేషన్ సిస్టమ్ యూసింగ్ డీప్ లెర్నింగ్" అనే అంశంపై ఆయన నిర్వహించిన పరిశోధన వైద్య రంగంలోకంప్యూటర్-ఎయిడెడ్ డయాగ్నోసిస్ (సి ఏ డి) వ్యవస్థలోని మెడికల్ ఇమేజ్ రిట్రీవల్ అండ్ క్లాసిఫికేషన్ సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి కేంద్రీకరించింది.డాక్టర్ భాను మహేష్ ధూపం తన పరిశోధనను డాక్టర్ సి హెచ్.బిందుమాధురి, ఐటీ విభాగాధిపతి, మరియు ప్రొఫెసర్ డీ. రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో (ఇన్-చార్జ్ వైస్ ఛాన్సలర్, జె ఎన్ టి యు విజయనగరం) విజయవంతంగా పూర్తి చేశారు. ముఖ్యంగా ఆయన పరిశోధన ద్వారా డాక్టర్లకు మరియు రేడియోలాజిస్టులకు త్వరితగతిన వైద్య చిత్రాల విశ్లేషణలో అసాధారణతలను గుర్తించడంలో ఉపయోగపడుతుంది. దీనితో రేడియోలాజిస్టులు మరియు డాక్టర్లు క్లినికల్ నిర్ణయాలు తీసుకోవడంలో మరింత నమ్మదగిన మద్దతు పొందుతారు.

# వేసవి వ్యాధులు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు



వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్‌ల వల్ల వస్తాయి. పరిశుభ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ప్రయాణం చేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించటం మర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల వివరాలు ఇవిగో

వడదెబ్బ (సన్‌స్ట్రోక్) : ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళూ చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహకోల్పోవటం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లటం ఉత్తమం. ఈ సమస్య రాకుండా ఉండాలంటే తీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి. ఇంట్లో ఎలక్ట్రోరల్ ఫౌడర్ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి.

విషాహారం (ఫుడ్‌పాయిజనింగ్) : ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి.

కంటి ఇన్ఫెక్షన్ : ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.

చర్మ సమస్యలు : సూర్యుడి అతినీలలోహిత కిరణాలు వల్ల చర్మంలోని కణాలు దెబ్బతింటాయి. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మం కమిలిపోతుంది. అధిక తేమ, వేడి కారణంగా చర్మంపై ఎరుపు దద్దుర్లు, స్వేద గ్రంథులు మూసుకుపోవటం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. చెమట వల్ల మచ్చలు, దురద మంట వస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉండా లంటే వేసవిలో సన్‌స్క్రీన్ లోషన్లు వంటివి కూడా ఉపయోగించొచ్చు. వాడిన దుస్తులను ఉతక్కుండా మళ్లీ వాడకూడదు. చెమట ఎక్కువగా పడుతున్నం దున స్నానం రెండుమూడు సార్లు చేయొచ్చు. శరీరానికి గాలి తగిలేలా వదులైన, చెమట పీల్చే కాటన్ దుస్తులు ధరించటం మేలు.

అతిసార : ఎండవేడి కారణంగా ఆహారం త్వరగా పాడైపోతుంది. అలాంటి ఆహారం తీసుకుంటే వేసవిలో విరోచనలు సాధారణం. కలుషిత ఆహారం తినటం, నీరు తాగటం, మద్యపాన అలవాట్లు డయేరియాకు దారితీస్తాయి. అతిసారం నుంచి దూరంగా ఉండటానికి నీటిని మరిగించిన తర్వాత మాత్రమే తాగటం అలవాటుగా చేసుకోవాలి. కూరగాయలను ముక్కలుగా చేయటానికి ముందు, తర్వాత వాటిని బాగా కడగాలి. ఇళ్లల్లో ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. పాడైనవి కాకుండా వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవటం మేలు.

చికెన్‌పాక్స్ : చికెన్‌పాక్స్ (అమ్మోరు) చాలా సాధారణ వేసవి వ్యాధుల్లో ఒకటి. ఇది అధిక జ్వరంతో శరీరంపై ఎరుపురంగులో ఉండే చిన్న దద్దుర్లు రూపంలో ప్రారంభమవుతుంది. ఇది పిల్లల్లో తక్కువ రోగ నిరోధకశక్తి ఉన్న వారిలో సాధారణంగా కనిపిస్తుంది. ఇది అంటువ్యాధి. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఇది సోకినప్పుడు బయటకు తిరగకుండా ఇంట్లో ఉండటమే మేలు. మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. త్వరగా తగ్గే వీలుంది.

తట్టు : మీజిల్స్ మరో సాధారణ వేసవి వ్యాధి. మీజిల్స్‌కు కారణమయ్యే పారామిక్సో వైరస్ వేసవిలో వేగంగా సంతానోత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ లక్షణాలు దగ్గు, అధిక జ్వరం, గొంతునొప్పి, కళ్లు ఎర్రబడటం, తరువాతి దశలో, చిన్న తెల్లటి మచ్చలు ఏర్పడతాయి. మీజిల్స్ దద్దుర్లు శరీరం అంతటా కనిపిస్తాయి. మందులు వాడితే తగ్గిపోతుంది.

కామెర్లు : నీటి ద్వారా సంక్రమించే వ్యాధి. ఇది హైపటైటిస్ ఎ వల్ల వస్తుంది. ప్రధానంగా కలుషిత మైన ఆహారం, నీటి వినియోగం వల్ల వస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే ఈ వ్యాధి కాలేయం పనితీరును ప్రభావితం చేస్తుంది. ఇది పిత్తం అధిక ఉత్పత్తికి దారితీస్తుంది.

టైఫాయిడ్ : జ్వరం వస్తే సొంత వైద్యంతో నిర్లక్ష్యం చేయొద్దు. జ్వరంతోపాటు తలనొప్పి, నీరసంగా ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అపరిశుభ్ర ఆహారం, నీరు తీసు కోవటం వల్ల ఈ సమస్య వస్తుంది. కలుషిత ఆహారం, నీటి వనరులు బ్యాక్టీరియాకు సంతానోత్పత్తికి ప్రదేశంగా మారతాయి. టైఫాయిడ్ వస్తే బలహీనత, ఆకలిలేకపోవటం, కడుపులో నొప్పి, అధిక జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తాయి.

గవదబిళ్ళలు : వేసవి వ్యాధుల్లో గవదబిళ్లలు అత్యంత అంటువ్యాధి. ఈ వైరల్ వ్యాధి పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఈ అంటువ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వ్యాపిస్తుంది. లాలాజల గ్రంథివాపు, కండరాలనొప్పి, జ్వరం, తలనొప్పి, ఆకలి లేకపోవటం, బలహీనత వంటి లక్షణాలు కన్పిస్తాయి.

తలనొప్పి : అధిక ఉష్ణోగ్రతలతో తలనొప్పి ఎక్కువగా కనిపిస్తుంది. వేడి వల్ల వచ్చే తలనొప్పి శరీరం వేడికి ప్రతి స్పందించటం వల్ల కూడా వస్తుంది.

పైన పేర్కొన్న వ్యాధులకు అధునాతనమైన మందులు అందుబాటులో ఉన్నాయి. డాక్టరు సలహా మేరకు వాటిని ఉపయోగిస్తే అవి నియంత్రణలోకి వస్తాయి.

ఈ చిట్కాలు పాటించండి

తరచూ మంచినీరు, నిమ్మకాయ ద్రావణంతోపాటుగా ఎక్కువ మజ్జిగ తీసుకోవాలి

నారింజ, దానిమ్మ వంటి పండ్లను తినాలి

మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ బయటకు వెళ్లకండి

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

సూర్యకాంతికి గురి కావడాన్ని తగ్గించండి. ఉదయం లేదా సాయంత్రం మాత్రమే వ్యాయామం వంటి కార్యక్రమాలను చేయండి.

కళ్ల సంరక్షణ కోసం కూలింగ్ గ్లాసులు పెట్టుకోవాలి

లేతరంగు, తేలికైన వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి

బ్యాక్టీరియాతో ఉండే స్ట్రీట్‌ఫుడ్ తినొద్దు

ప్యాకింగ్ చేసిన పండ్లు, కూరగాయలు తీసుకోవద్దు

పండ్లు, కూరగాయల వినియోగాన్ని పెంచండి.

ఆల్కాహాల్, కెఫైన్ తీసుకోవద్దు

కూల్‌డ్రింక్స్ తాగొద్దు.

డాక్టర్ జి.అర్చన మాధురి, ఎంబిబిఎస్, ఎండి డివిఎల్, డెర్మటాలజిస్ట్,
కాస్మోటిక్ కేర్ స్పెషలిస్ట్, విజయవాడ

## త్రిధ అందాల విన్యాసాలు



తెలుగు ప్రేక్షకులకు సూర్య వర్సెస్ సూర్య సినిమా తో పరిచయం అయిన ముద్దుగుమ్మ త్రిధ చౌదరి. తెలుగు లో మొదటి సినిమా తో ఆశించిన స్థాయిలో గుర్తింపును దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. అయినా కూడా ఈమెకు ఆఫర్లు వచ్చాయి. బెంగాలి లో కంటిన్యూస్ గా ఆఫర్లు వస్తున్నా కూడా తెలుగు లో నటించాలనే ఆకాంక్ష తో మనసుకు నచ్చింది సినిమా తో మళ్లీ తెలుగు లో ఎంట్రీ ఇచ్చింది. మూడేళ్ల గ్యాప్ తర్వాత మనసుకు నచ్చింది సినిమా తో టాలీవుడ్ లో రీ ఎంట్రీ ఇచ్చిన త్రిధ చౌదరి హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు అప్పటి నుండి చేస్తూనే ఉంది. బెంగాలి.. తమిళ చిత్రాలతో పాటు తెలుగు లో కూడా నటిస్తూ తాజాగా బాలీవుడ్ మోస్ట్ క్రేజీ మూవీ షంషేర సినిమా తో హిందీ సినిమా రంగంలో అడుగు పెట్టేందుకు సిద్ధం అయ్యింది. హీరోయిన్ గా త్రిధ చౌదరి సినిమాలతో స్టార్ గా పాపులారిటీని దక్కించుకోలేక పోయినా కూడా సోషల్ మీడియా పోస్ట్ ల ద్వారా మంచి పాపులారిటీని దక్కించుకుంది.

## చిరులో అది నాకు బాగా నచ్చిందంటున్న రెజీనా!

రెజీనా కసాండ్రా.. తెలుగు తమిళ సినీ ప్రియులకు ఈ ముద్దుగుమ్మ గురించి పరిచయాలు అవసరం లేదు. శివ మనసులో శృతి మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించిన రెజీనా. పిల్లా నువ్వు లేని జీవితం సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ లాంటి చిత్రాల ద్వారా టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ దక్కించుకుంది. మరోవైపు కోలీవుడ్ లోనూ వరుస సినిమాలు చేస్తూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. రీసెంట్ గా ఈ బ్యూటీ అన్యాన్ ట్యుటోరియల్ అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకులను పలకరించింది. ప్రముఖ తెలుగు ఓటీటీ సంస్థ ఆహా వేదికగా స్ట్రీమింగ్ అయిన ఈ హారర్ థ్రిల్లర్ సిరీస్ కు చక్కటి స్పందన లభిస్తోంది. ఇకపోతే రెజీనా తాజాగా పాపులర్ టీవీ షో ఆలీతో సరదాగా లో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎన్నో ఇంట్రస్టింగ్ విషయాలను సైతం అందరితోనూ షేర్ చేసుకుంది. అయితే ఈ క్రమంలోనే హోస్ట్ ఆలీ ఆచార్య సినిమాలో మెగా స్టార్ చిరంజీవి గారితో కలిసి పని చేయడం ఎలా అనిపించింది..? అని ప్రశ్నించాడు. కొరటాల శివ



దర్శకత్వంలో రూపుదిద్దుకున్న కమర్షియల్ ఎంటర్టైనర్ చిత్రమే ఆచార్య ఇందులో సానా కష్టం అనే స్పెషల్ సాంగ్ లో రెజీనా చిరుతో కలిసి చిందులేసింది. ఈ నేపథ్యంలోనే ఆలీ చిరుతో వర్క్ ఎక్స్పీరియన్స్ గురించి ప్రశ్నించగా.. రెజీనా బదులిస్తూ ఈ వయసులోనూ చిరంజీవి గారు ఏ విషయాన్ని అయినా.. చాలా త్వరగా నేర్చుకుంటారు. అది నాకు బాగా నచ్చింది. ఆ విషయంలో ఆయనను మెచ్చుకోవాల్సిందే. ఆయనతో కలిసి వర్క్ చేయడం నాకు గొప్ప అనుభూతిని ఇచ్చింది అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఇప్పుడీమె కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. కాగా రెజీనా సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగు తమిళ భాషల్లో నేనే నా అనే చిత్రం చేస్తోంది. తెలుగులో శాకినీ ఢాకినీ అనే మూవీతో పాటు తమిళంలో ఓ మూడు ప్రాజెక్ట్ను టేకప్ చేసింది. అలాగే మరోవైపు బాలీవుడ్ లో షూర్ వీర్ వెబ్ సిరీస్ లో నటిస్తోంది. కనిష్క వర్మ ఈ సిరీస్ ను రూపొందించారు. ఇటీవల బయటకు వచ్చిన ఈ సిరీస్ ట్రైలర్ మంచి ఆదరణ దక్కించుకుంది. జూలై 15 నుంచి హాట్ స్టార్ లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది.

## నాని సరైన ప్లానింగ్ తో వెళ్లడం లేదా..?

సూపర్ సీనియర్ హీరోలు - స్టార్ హీరోలను పక్కన పెడితే.. టాలీవుడ్ లో ఐదారుగురు టైర్-2 హీరోలు ఉన్నారు. రెగ్యులర్ గా సినిమాలు చేస్తూ ఏడాది పొడవునా ప్రేక్షకులను అలరించేది వీరి చిత్రాలే. ఈ జాబితాలో నేచురల్ స్టార్ నాని ముందు వరుసలో ఉంటాడని చెప్పాలి. కెరీర్ ప్రారంభం నుంచీ విభిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న నాని.. తనకంటూ ప్రత్యేకంగా మార్కెట్ ను క్రియేట్ చేసుకున్నాడు. త్వరలోనే టైర్-1 హీరోల లీగ్ లో చేరుతాడని అందరూ అనుకున్నారు. కానీ ఇటీవల కాలంలో అతని సినిమాలు - మార్కెట్ ను పరిశీలిస్తే టైర్-2 హీరోగానే ఉండిపోతాడేమో అనే కామెంట్స్ వస్తున్నాయి. 'వి' 'టక్ జగదీశ్' వంటి రెండు సినిమాలను బ్యాక్ టూ బ్యాక్ డైరెక్ట్ ఓటీటీలో రిలీజ్ చేసిన నాని.. 'శ్యామ్ సింగరాయ్' మరియు 'అంటే సుందరానికి' చిత్రాలను థియేట్రికల్ రిలీజ్ చేశారు. అయితే థియేట్రికల్ విడుదలైన రెండు చిత్రాలు నిరాశ పరిచాయి. హిట్ టాక్ తెచ్చుకొని కూడా వసూళ్ళు రాబట్టలేకపోయాయి. కనీస ఓపెనింగ్స్ కూడా అందుకోకపోవడంతో ఇది నాని మార్కెట్ పై ప్రభావం చూపిస్తుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. పాజిటివ్ టాక్ వచ్చిన సినిమాలు కూడా కలెక్షన్స్ రాబట్టలేకపోయా యంటేనే ప్రెజెంట్ నాని మార్కెట్ ఎలా ఉందో అర్థం



చేసుకోవచ్చని అంటున్నారు. అయితే ఇలాంటి పరిస్థితి రావడానికి కారణం నాని సరైన ప్లానింగ్ తో ముందుకు వెళ్లకపోవడమే అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నాని వరుస సినిమాలు చేస్తున్నాడు కానీ.. స్టార్ డైరెక్టర్లతో ప్రాజెక్ట్స్ సెట్ చేసుకోవడం లేదు. అంతగా క్రేజ్ లేని దర్శకులతో కొత్తవారితో ఎక్కువగా పని చేస్తున్నాడు. పర్యవసానంగా నాని మినిమమ్ ఓపెనింగ్స్ తో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం నటిస్తున్న 'దసరా' మూవీ కూడా డెబ్యూ డైరెక్టర్ తో చేస్తున్నదే.

నివాస్ న్యూస్ సినిమా

## ఎల్లోర వంటి అందం ఈమె సొంతం



ఒకప్పుడు హీరోలతో పోల్చితే హీరోయిన్స్ తక్కువ కాలంకు రిటైర్ అయ్యే వారు. రిటైర్ అయిన హీరోయిన్స్ కనీసం కంటికి కనిపించకుండా వెళ్లి పోయేవారు. పెళ్లి చేసుకుని విదేశాల్లో వైవాహిక జీవితాన్ని గడిపేవారు. కాని ఇప్పుడు పరిస్థితి వేరు. హీరోలకు ఏమాత్రం తక్కువ కాకుండా హీరోయిన్స్ కూడా అత్యధిక కాలం పాటు ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు.సోషల్ మీడియా పుణ్యమా అని నాలుగు పదుల వయసులో కూడా స్టార్ లుగా చలామణి అవుతున్న వారు చాలా మంది ఉన్నారు. అందమైన హీరోయిన్స్ వయసు పెరిగినా కూడా అందం తగ్గకుండా మెయింటెన్ చేస్తూ వర్కౌట్స్ చేస్తూ అద్భుతంగా తమ యొక్క ఫిజిక్ ను మెయింటెన్ చేస్తున్నారు. మలైక అరోరా.. ఈమె గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. దేశ వ్యాప్తంగా మంచి పాపులారిటీని దక్కించుకున్న ఈ అమ్మడు అయిదు పదుల వయసుకు చేరువ అయ్యింది. మరో రెండేళ్లలో అయిదు పదుల సంవత్సరాలను క్రాస్ చేస్తుంది. అయినా కూడా అందం విషయంలో పాతికేళ్ల అమ్మాయిలతో ఈమె పోటీ పడుతోంది. తాజాగా ఇలా ఎల్లోర శిల్పం మాదిరిగా అందాల ఫోజ్ ఇచ్చి అందరిని ఆశ్చర్య పర్చింది. నాలుగు పదుల వయసులో కూడా ఎంతో మంది హీరోయిన్స్ ఇలా అందంగా కనిపించడం మనం చూస్తున్నాం.